క్లుప్తంగా

నేడు ఉచిత వైద్య పరీక్షలు

సామర్లకోట: స్థానిక సత్యనారాయణపురంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు విన్నకోట సురేష్ తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా సుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 98664 11346కు సంప్రదించాలన్నారు.

ఘనంగా గరగల ఊరేగింపు



సామర్లకోటలో నూకాలమ్మ గరగల ఊరేగింపు

సామర్లకోట: మార్చి 21న కొత్త అమావాస్యను పురస్కరించుకొని నూకాలమ్మ ఆలయంలో శనివారం గరగలను ఊరేగించారు. ఉగాదికి ముందు రోజు వచ్చే అమావాస్య నుంచి నెల రోజుల పాటు నూకాలమ్మ ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయి. ఉత్సవాలు ప్రారంభించే వరకు ప్రతీ రోజు ఒక ప్రాంతంలో గరగల ఊరేగిస్తారని ఆలయ ధర్మకర్త వల్లూరి బుల్లియ్య తెలిపారు.

శృంగార వల్లభుని దర్శనానికి పోటెత్తిన భక్తులు



అన్నదానం వద్ద భక్తుల క్యూ

పెద్దాపురం: మండలంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం భక్తులు బారులు తీరారు. జిల్లా దేవదాయ శాఖ కమిషనర్, ఇన్‌చార్జి ఆలయ ఈఓ పులి నారాయణ మూర్తి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు భక్తులకు ఆశీర్వచనం చేశారు. భక్తుల నుంచి వివిధ సేవల ద్వారా శనివారం ఒక్కరోజు సుమారు 2,71,482 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ తెలిపారు. ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, సుమారు పదివేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు.

రామాలయం అభివృద్ధికి కృషి

గుంటూరు జెడ్పీ చైర్మన్ క్రిస్టియా



జెడ్పీ చైర్మన్ దంపతులను సత్కరిస్తున్న నాయీ బ్రాహ్మణ కాలనీవాసులు

పెద్దాపురం: స్థానిక నాయీ బ్రాహ్మణ కాలనీలోని రామాలయం అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని గుంటూరు జెడ్పీ చైర్మన్ హెన్రీ క్రిస్టియా, తాటికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త సురేష్‌కుమార్ అన్నారు. రామాలయం కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఆ వార్డు కౌన్సిలర్ విడదాసరి రాజాతో కలసి నాయిబ్రాహ్మణ కాలనీలో నూతన రామాలయ నిర్మాణాన్ని వారు పరిశీలించారు. అనంతరం కాలనీవాసులను ఉద్దేశించి తమ సంస్థ తరుపున కాలనీ వాసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సత్కరించారు.

సుబ్బారావుకు సత్కారం

సామర్లకోట: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, దవులూరి చారిటబుల్ ట్రస్టు అధినేత సుబ్బారావును అన్నవరం దేవస్థాన ధర్మకర్త నేతల వెంకటలక్ష్మి, కౌన్సిలర్ నేతల హరిబాబులు శనివారం పంచారామ క్షేత్రంలో సత్కరించారు. వెంకటలక్ష్మికి ట్రస్టు బోర్డులో స్థానం కల్పించడంలో సుబ్బారావు చేసిన కృషికి కృతజ్ఞతగా సత్కరించారు.

రైళ్లపై రాళ్లు రువ్వేవారికి కౌన్సెలింగ్

సామర్లకోట: రైళ్లపై రాళ్లు రువ్వుతున్న ఆకతాయిలకు రైల్వే రక్షణ దళం ఎస్సై ఎస్.రామకృష్ణ, ఏఎస్సై వరప్రసాద్ శనివారం అవగాహన కల్పించారు. స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మార్గమధ్యంలో రైలు భోగీలపై కొందరు మద్యంతాగి పైశాచికంగా ప్రవర్తిస్తున్నట్లు గుర్తించినట్టు తెలిపారు. అటువంటి వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్టు తెలిపారు.

వీనుల విందుగా గాన గంధర్వుల స్వరాభిషేకం

కాకినాడ కల్చరల్: స్థానిక సూర్యకళామందిర్‌లో సీతారామరాజు స్మారక కళావేదిక, క్షత్రియ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గాన గంధర్వుల స్వరాభిషేకం సంగీత విభావరి అలరించింది. ఘంటసాల శతజయంతి వేడుకలలో భాగంగా శనివారం సాయంత్రం ఏర్పాటు కార్యక్రమంలో ముందుగా ఇటీవల మృతి చెందిన సినీ నటులు కృష్ణంరాజు, కృష్ణ, కె.విశ్వనాథ్, కైకాల సత్యనారాయణ, జమున, గాయకురాలు వాణీ జయరామ్, కళాపోషకులు బాదం మాధవరావు చిత్రపటాలకు నివాళులు అర్పించారు. టౌన్ హాల్ అధ్యక్షులు కె.భామిరెడ్డి తదితర వక్తలు స్మారక కళావేదిక, పరిషత్ కళారంగ సేవలను కొనియాడారు.



ప్రత్యేక అలంకరణలో పంచారామ క్షేత్రంలోని స్వామివారు



పంచారామ క్షేత్రంలో స్వర్ణకిరీట ధారణలో బాలాత్రిపుర సుందరి అమ్మవారు



పంచారామ క్షేత్రంలో అమ్మవారి దర్శనానికి బారులుదీరిన భక్తులు



పెద్దాపురం శివాలయంలో ఉమా రామలింగేశ్వరుడు



వేట్లపాలెం శివాలయంలో పూజలు చేస్తున్న దవులూరి దొరబాబు

శంభో శంకర

- వైభవంగా మహాశివరాత్రి వేడుకలు
- పాదగయ, పంచారామ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- మార్మోగిన శివనామస్మరణ

పిఠాపురం: స్థానిక పాదగయ క్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. గయాశురిని పాదాలున్న పాదగయలో మహాశివరాత్రి పర్వదినం నాడు పుణ్యస్నానమాచరిస్తే సకల పాపాలు తొలగిపోతాయన్న నానుడితో లక్షలాది మంది తరలివచ్చి పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో పాదగయ క్షేత్రం మార్మోగింది. సుమారు 4 లక్షల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు తరలిరాగా పిఠాపుర పట్టణం భక్తులతో నిండిపోయింది. పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు దేవాలయంలోని కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లు, దత్తాత్రేయస్వామి, సాయిబాబాలను దర్శించుకుని పూజలు చేశారు. పలువురు భక్తులు గంగామాతకు దీపారాధనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ క్యూలైన్లలో భక్తులు తెల్లవారుజాము నుంచి రాత్రి వరకూ బారులు తీరి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శనివారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచి స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. తెల్లవారు జామున 2 గంటల నుంచి కుక్కుటేశ్వర స్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిచ్చారు. రాత్రి స్వామివారికి లింగోద్భవ కాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే పెండెం దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, పలువురు న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు వివిధ వాహనాలపై పాదగయకు తరలిరావడంతో 216 జాతీయ రహదారితో పాటు ఉప్పాడ, సామర్లకోట రోడ్లలో ట్రాఫిక్ స్తంభించింది. స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు మంచినీరు, మజ్జిగ, భోజనాలు ఏర్పాటు చేశాయి. పట్టణంలోని సోమేశ్వరస్వామి, సకలేశ్వర స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

నేడు రథోత్సవం

స్వామి వారి రథోత్సవం ఆదివారం రాత్రికి నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండో రోజూ కూడా భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఒక పక్క పుణ్యస్నానాలతో పాటు మరోపక్క రథోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

స్వామి సేవలో స్వచ్ఛంద సంస్థలు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలత్రిపుర సుందరి సమేత కుమార రామ భీమేశ్వరస్వామి ఆలయం వద్ద మహాశివ రాత్రి సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు విశేష సేవలు అందించాయి. శనిత్రయోదశితో వచ్చిన మహాశివరాత్రి కావడంతో తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. గోదావరి కాలువ, ఆలయ పుష్కరణిలో స్నానాలు చేశారు. లయన్స్ క్లబ్, ఉప్పువారి సత్రం, కొండపల్లి కృష్ణమూర్తి బ్రదర్స్, పాలు, రొట్టెలు మజ్జిగ, పులిహోర, అల్పాహారం, తాగునీరు, భక్తులకు అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఈదల ఈశ్వరకుమార్, చిత్తూలూరి వీర్రాజు, శ్రీదేవి, కర్రి ఆదినారాయణరెడ్డి తదితరులు సేవలు అందించారు. అదే విధంగా వాసవీ యూత్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సుమారు 25 వేల మందికి, కర్రి వెంకట్రాజు పేరున 30 వేల మందికి, కుమార స్వామి అనదాన ట్రస్టు పేరున 15వేల మందికి అన్నదానం చేశారు. వేట్లపాలెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డీఎస్పీ సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది వివిధ శాఖల అధికారులు ప్రోటోకాల్ ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలోని అన్నపూర్ణ సమేత రామలింగేశ్వరస్వామి, చౌడేశ్వరీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలోను, చంద్రశేఖరస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు.

ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు, ఈఓ డి.నాగమల్లేశ్వరరావు, దవులూరి చారిటబుల్ ట్రస్టు అధినేత దవులూరి సుబ్బారావు, ట్రస్టు బోర్డు సభ్యులు, కౌన్సిలర్లు భక్తులకు సేవలందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్యే చినరాజప్ప, దేవాదాయ శాఖ ఆర్‌జేసీ ఎంవీ సురేష్‌బాబు దంపతులు, డీసీ ఎం విజయరాజు దంపతులు, జెడ్పీ సీఈఓ ఎస్.సత్యనారాయణ, ఆర్డీఓలు సీతారామారావు, వెంకటరమణ, తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి తదితరులతో పాటు, సుమారు లక్ష మంది భక్తులు స్వామిని దర్శించుకునట్టట్లు అధికారులు అంచనా వేశారు.

రథోత్సవానికి రంగం సిద్ధం


స్థానిక పంచారామ క్షేత్రంలో బాలత్రిపుర సుందరి, కుమారరామభీమేశ్వరస్వామిల కల్యాణ ఉత్సవాలల్లో భాగంగా ఆదివారం నిర్వహించనున్న రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేశారు.

వేట్లపాలెంలో దొరబాబు పూజలు

సామర్లకోట: మండల పరిధిలోని వేట్లపాలెంలోని శివాలయంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ కమిటీ నాయకులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. పీబీ దేవం, సామర్లకోట పంచారామ క్షేత్రాల్లోనూ ఆయన పూజలు చేశారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు, ఈఓ డి.నాగమల్లేశ్వరరావు, రామకృష్ణ సేవాసమతి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురం పాదగయ క్షేత్రంలో భక్తుల కోలాహలం




పాదగయ క్షేత్రంలో శివ పంచాక్షరి పటిస్తున్న సాధువు

పెద్దాపురంలో..

పెద్దాపురం: స్థానిక శివాలయం, మండలంలోని కాండ్రకోట, గుడివాడ, తిరుపతి, దివిలి, ఆర్‌బీ పట్నం, ఆర్‌బీ కొత్తూరు, కట్టమూరు గ్రామాల్లో ఆలయాలు శివనామ స్మరతో మార్మోగాయి. ఆయా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో ఈఓ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన చేశారు. భజన సంఘాలు శివనామ స్మరణ చేశారు. అలాగే భగవద్గీత ప్రచార సమితి వ్యవస్థాపకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో స్థానిక సత్తిరెడ్డిపేటలో గీతా పారాయణ చేశారు. నిర్వాహకుడు సత్యకుమార్, నేతి వీరభద్రరావు ప్రసాద వితరణ చేసి అనంతరం, సంకీర్తన, పారాయణ నిర్వహించారు. దర్భా వెంకటేశ్వరశర్మ, పెచ్చెట్టి నూకామణి, విజయ, శ్రీదేవి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మార్మోగిన గ్రామాలు



కొత్తపల్లిలో రాజశేఖరస్వామికి ప్రత్యేక అలంకరణ



ఉప్పాడలో వేంచేసిన చౌడేశ్వర రామలింగేశ్వరస్వామి

కొత్తపల్లి: మహాశివరాత్రిని పురస్కరించుకుని శనివారం మండలంలోని గ్రామాలు శివనామ స్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి, మాస శివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజు రావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కొత్తపల్లిలోని రాజేశ్వరస్వామి, ఉప్పాడలోని మత్స్యలింగేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి, గోర్స, యండపల్లి, నాగులాపల్లి గ్రామాల్లోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్తపల్లిలోని శ్రీధర్మశాస్తా, నాగులాపల్లిలోని అయ్యప్పస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శివుని విగ్రహం ఏర్పాటు

నాగులాపల్లిలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో చెరువు వద్ద మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లయ్యరెడ్డి దంపతులు శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారికి దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.



నాగులాపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



సామర్లకోటలో ఉత్సవానికి సిద్ధం చేసిన రథం



లయన్స్ క్లబ్, ఉప్పవారి సత్రం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న అల్పాహారం



భక్తులతో కిటకిటలాడుతున్న పిఠాపురం రహదారులు



పసిబిడ్డతో పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానానికి వచ్చిన మహిళ

రూ.20 కోట్లతో వర్సిటీకి వసతులు

- విద్యార్థుల సమస్యకు త్వరలో పరిష్కారం
- శరవేగంగా పీజీ హాస్టళ్ల భవన నిర్మాణం
- మరిన్ని రూ.కోట్లతో అభివృద్ధి పనులు

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకే విద్యార్థుల వసతి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులకు మాత్రమే వసతి సదుపాయం ఉండేది. ఎంటెక్, ఎంసీఏ, ఎంబీఏ వంటి పీజీ కోర్సుల విద్యార్థులకు ఆ వసతి లేకపోవడంతో వారు ప్రైవేట్ హాస్టళ్లపై ఆధారపడుతున్నారు. ఈ సమస్యతో కొందరు మహిళా విద్యార్థులు ఏడాదికి ఐదు నుంచి పది మంది వరకు డ్రాపౌట్ అవుతున్నారు. ఈ సమస్యపై గతంలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించి అప్పటి రూసా (రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షా అభియాన్) కో-ఆర్డినేటర్‌గా ఉన్న ప్రస్తుత వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు యూజీసీ 12, 13వ పంచ వర్ష ప్రణాళికలో అమలు చేసేలా రూసా పథకం ద్వారా రూ.20 కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన చేయించి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.

రూసా నిధులు కేంద్రం రూ.12 కోట్లు, రాష్ట్ర వాటా రూ.8 కోట్లు మొత్తం రూ.20కోట్లతో వర్సిటీలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. తొలి విడతగా రూ.10 కోట్లు విడుదల చేశారు. వీటిలో రూ.ఆరు కోట్లతో హాస్టల్స్ భవనాలు, రూ.నాలుగు కోట్లతో పాత భవనాల ఆధునీకరణ, ఆధునిక పరికరాలు తదితర అవసరాలకు వినియోగిస్తున్నారు. నరసారావు పేట కళాశాల భవనం ప్రారంభోత్సవం పేరుతో అప్పటి సీఎం చంద్రబాబు రూ.55 లక్షలు వృథా చేశారు కానీ, ఒక్క అడుగైనా అభివృద్ధి బాట పట్టలేదు.

నిరాండబరంగా శంకుస్థాపన

గత నెలలో వర్సిటీలో దాదాపు రూ.50 కోట్లతో చేపట్టనున్న రోడ్లు ,డ్రైనేజీ, స్నాతకోత్సవ భవనాలకు శంకుస్థాపనలు చేసి పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే రూ.20 కోట్లతో చేపట్టే రోడ్లు, డ్రైనేజీలకు డ్రాయింగ్‌తో సర్వే పూర్తి చేశారు.



వర్సిటీలో నిర్మిస్తున్న పీజీ వసతి గృహం

ఈ ఏడాదికి చివరలో ప్రారంభోత్సవం..



పీజీ హాస్టల్ భవనం ఈ ఏడాది చివరికి అందుబాటులోకి తేచ్చేలా చర్యలు తీసుకుంటాం. వర్సిటీలో చేపట్టే భవనాల నిర్మాణం, వాటి ప్రగతిపై ప్రతి నెలా సమీక్షిస్తున్నాం. శంకుస్థాపనలతో సరిపెట్టకుండా ప్రారంభోత్సవాలు అట్టహాసంగా చేయాలని భావిస్తున్నాం. రూసా కో-ఆర్డినేటర్‌గా నేనున్న కాలంలో రాష్ట్ర మంత్రులచే శంకుస్థాపన జరిగింది కాబట్టి వాటిని పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నాను. వర్సిటీలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీ, స్నాతకోత్సవ భవనాలు పూర్తిచేసి ముఖ్యమంత్రిచే ప్రారంభించాలనే సంకల్పంతో ఉన్నాను.

– డాక్టర్ జీవీఆర్ ప్రసాద్‌రాజు, వీసీ, జేఎన్‌టీయూకే

గంజాయి స్వాధీనం : నలుగురి అరెస్టు

పెద్దాపురం: మండల పరిధిలోని జె.తిమ్మాపురంలో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు నిందితులను శనివారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ అధికారులు తెలిపారు. ఎస్ఈబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు అందిన సమాచారంతో గ్రామానికి చెందిన పిల్లి రామలక్ష్మి, ఆమె భర్త పిల్లి వెంకటరమణ తమిళనాడుకు చెందిన గోపాలకృష్ణ రాజేష్ కన్నన్‌తో కలసి గంజాయి అక్రమంగా రవాణా చేస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేడీ పేటకు చెందిన శివంగి నూకరాజు అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నాడన్న సమాచారం మేరకు నలుగురితో పాటు మోటారు సైకిల్, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ తెలిపారు. వీరిలో ఒకరు పరారీలో ఉన్నారని, అతని కోసం ప్రత్యేక బృందం ద్వారా విచారణ చేపడుతున్నట్లు వారు తెలిపారు.

GENERAL PUBLICATION

Under instructions from our client M/s. SHRIRAM FINANCE LIMITED, Registered Office at Chennai and Branch Office at II Floor, Super Bazar Complex, Main Road, Kakinada. We issue this notice to the General Public.

Our client is intending to advance loan to Sri KAKARA SRI RAMACHANDRA RAO, S/o [illegible] who agreed to create equitable mortgage relating to the under mentioned schedule property belongs to him.

The public is hereby informed that if anybody has got any objection in respect of the mortgage of the schedule property, kindly contact under mentioned address within one week. Otherwise, the same is treated as no objection.

SCHEDULE: Previously East Godavari District, Presently Kakinada District, Kakinada [illegible], Kakinada Municipal Corporation Ward No. 10, Block No. 21, [illegible] Street, T.S. No. 122, Old D.No. 21-2-5 New D.No. 21-8-20, RCC building to an extent of 175 Sq. Yards or 146.32 Sq. Meters consisting of 2 items within the following boundaries with easementary rights:

ITEM NO. 1: 135 Sq. Yards or 112.87 Sq. Meters: East: 45 feet - [illegible]; West: 45 feet - [illegible]; South: 27 feet - [illegible]; North: 27 feet - [illegible].

ITEM NO. 2: 40 Sq. Yards or 33.45 Sq. Meters: East: 12 feet - House of Palla Sankar; West: 12 feet - Property of [illegible]; South: [illegible]; North: 30 feet - Property of P. Kanakaraju.

G.S.M.N. SWAMY, [illegible]
G.A.S.S. JYOTHI, B.L., Advocates
[illegible], Gandhi Nagar, KAKINADA - 4. Cell: [illegible]
Kakinada, Dt: 18-02-2023

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం పాదగయ పుష్కరిణిలో పెద్దలు పుణ్య స్నానాలాచరిస్తుంటే కుర్రకారు కేరింతలు కొట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి పాదగయకు వచ్చిన యువత పుష్కరిణిలో జలకాలాటలు ఆడారు. భక్తితో పుణ్యస్నానమాచరించినప్పటికీ ఎక్కువ సేపు పుష్కరిణిలో సరదాగా ఈత కొడుతూ ఒకరిపై ఒకరు నీళ్లు జల్లుకుంటూ కుర్రకారు చేసిన హడావిడి భక్తులకు ఆటవిడుపుగా మారింది. -పిఠాపురం



పాదగయ పుష్కరిణిలో కుర్రకారు కేరింతలు

శ్రద్ధాంజలి



కీ.శే. శ్రీమతి రాయుడు రాఘవమ్మ గారు

1948 - 2023

ఆకస్మిక మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ అశ్రునయనాలతో........

Er.రాయుడు వీర రాఘవులు (భర్త)
Rtd.Engineer (Irrigation Dept)

[illegible] B.A. - M. [illegible] MA,B.Ed.
శ్రీదేవి B.Sc. - Er.KVS [illegible] B.E.
Dr. [illegible] - Dr.రాధిక
Sri Laasya Hospital,Gandhinagar, Kakinada.
మరియు కుటుంబ సభ్యులు

మనుమలు :
Er.M.శ్రీనివాస్ కుమార్ M.Tech.
Dr.M.[illegible] - [illegible] B.A.M.S. M.Sc.
K V. [illegible] (B.Tech).
R. [illegible]
మనుమరాలు : R.శ్రీ [illegible]